క్లుప్తంగా

ఊళ్లకు వెళ్తే సమాచారం ఇవ్వాలి..

అశ్వాపురం: పండుగ సెలవులకు ఊర్లకు వెళ్లే వారు పోలీసులకు సమాచారం అందించాలని సీఐ రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఊర్లకు వెళ్లే వారు పోలీసులకు సమాచారం అందిస్తే దొంగతనాలకు తావు లేకుండా ప్రతీ రోజు బ్లూ కోల్ట్ పెట్రోలింగ్ ఆఫీసర్లు తనిఖీ చేస్తారని పేర్కొన్నారు. ఊరు వెళ్లే రోజు నుంచి మరల తిరిగి వచ్చే వరకు ప్రతీ సమాచారాన్ని ప్రజలు పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలన్నారు. 8712682093, 94, 95, 96 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు చెల్లించాలి

మణుగూరు రూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు వెలగపల్లి జాన్ డిమాండ్ చేశారు. శుక్రవారం యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నెలలో సగం రోజులు పూర్తి కావస్తున్నప్పటికీ జీతాలు జమ చేయలేదన్నారు. సంక్రాంతి పండుగ కావడంతో కాంట్రాక్ట్ కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ విషయంపై అధికారులు చొరవ తీసుకుని జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో జీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

దుప్పట్ల పంపిణీ



చర్ల రూరల్ : చర్ల ఏజెన్సీ ప్రాంతంలోని కిష్టారంపాడు గ్రామంలోని సుమారు 40 కుటుంబాలకు శుక్రవారం దుప్పట్లు, వారం రోజులకు సరిపడా కూరగాయలను పంపిణీ చేశారు. చింతలచెర్వు వెంకటాద్రి-సివికె రావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 15 ఏళ్లుగా సొంత మండలంలోని ఆదివాసీ గ్రామాల్లో నివసించే వారికి సేవా కార్యక్రమాలను చేస్తున్నట్లు నిర్వాహకులు, హైకోర్టు న్యాయవాది సీహెచ్.సతీష్ కుమార్ తెలిపారు. టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గా ప్రసాదు, నాయకులు మురళీకృష్ణ, రామకృష్ణ, లాలయ్య, తాతారావు, శివ, రమేష్, సాయి చరణ్, జగన్నాథం, కార్తీక్ పాల్గొన్నారు.

నేడు క్యాంపు కార్యాలయం ప్రారంభం

అశ్వాపురం: మణుగూరులో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవనాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం ప్రారంభించనున్నట్టు కాంగ్రెస్ నాయకులు ముత్తినేని శ్రీనివాసరావు, ఓరుగంటి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

పంచాయతీలకు నిధులు ఇవ్వాలి

అశ్వాపురం: గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు 20 నెలలుగా నిధులు చెల్లించకపోవడంతో పంచాయతీలలో పెండింగ్ బకాయిలతో పాలకవర్గాలు ఇబ్బంది పడుతున్నారని నూతన ప్రభుత్వం పంచాయతీలను ఆదుకోవాలని అశ్వాపురం సర్పంచ్ బాణోత్ శారద కోరారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గత 20 నెలలుగా నిధులు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు.

భట్టిని కలిసిన నాయకులు

చండ్రుగొండ : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కాంగ్రెస్ అనుబంధ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి కొడుమూరి దయాకర్‌రావు శుక్రవారం హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

చర్ల: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను హైదరాబాద్‌లో మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కె.విజయకుమార్ నాయుడు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగ పలు సమస్యలను భట్టి దృష్టికి తీసుకెళ్లినట్టు ఆయన తెలిపారు.

వైద్యశిబిరం

చర్ల రూరల్: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం చర్ల మండలంలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని కొర్కట్ పాడు గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసినట్లు మెడికల్ ఆఫీసర్ చంద్ర ప్రసాద్ తెలిపారు. ట్రెజరర్ జి.రాజారెడ్డి, సెక్రటరీ వై.భానుప్రసాద్, వై.సూర్యనారాయణ, రవి కుమార్, శ్రీలత, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు నమోదు చేసుకోండి

చండ్రుగొండ: ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లు సందర్భంగా పట్టభద్రులు తమ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ సాదియాసుల్తాన సూచించారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 15 నుంచి ఫిబ్రవరి 6 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

గ్రామాల్లో వీధుల వెంట పాలిథిన్ వ్యర్థాల కుప్పలు





పర్యావరణానికి పాలిథిన్ కవర్లు ప్రమాదకరంగా మారాయి. ఏ ప్రాంతంలో చూసినా విచ్చలవిడిగా పాలిథిన్ కవర్లు దర్శనమిస్తున్నాయి. స్వచ్ఛభారత్, స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమాల్లో భాగంగా పాలిథిన్ కవర్లపై ప్రభుత్వం నిషేధం విధించినా ఎక్కడా అమలు కావటం లేదు. రోడ్ల వెంబడి, డ్రెయినేజీలు, కాలువలు, నదులు, పంటచేలల్లో కవర్లు కుప్పలుగా పేరుకుపోయి ఇబ్బందికరంగా మారుతున్నాయి. – బూర్గంపాడు

పర్యావరణం పరేషాన్..!

విచ్చలవిడిగా పాలిథిన్ కవర్ల వినియోగం

- చెత్తకుప్పల్లో ఎక్కడ చూసినా అవే
- నియంత్రణలో అధికారుల నిర్లక్ష్యం
- వాడకంతో నష్టంపై ప్రజల్లో అవగాహన శూన్యం

చెత్తలో అగ్రభాగం..

ప్రస్తుతం అందరి దినచర్య పాలిథిన్ కవర్లతోనే మొదలవుతుంది. ఉదయాన్నే పాల ప్యాకెట్ నుంచి మొదలుకుని అన్ని వస్తువుల వినియోగంలో పాలిథిన్ కవర్లే కీలకంగా మారాయి. కూరగాయలు, కిరాణా సామగ్రి తెచ్చుకునేందుకు పాలిథిన్ కవర్లే వినియోగిస్తున్నారు. హోటళ్లలో టిఫిన్, భోజనాల పార్శిళ్లలో కూడా పాలిథిన్ కవర్లే కీలకం. నెలలో ప్రతీ ఇంటి నుంచి సుమారు పావు కిలో నుంచి అర కిలో వరకు పాలిథిన్ వ్యర్థాలు బయటకు వస్తున్నాయని ఢిల్లీకి చెందిన ఓ సంస్థ సర్వేలో తేలింది. గ్రామాల్లో, పట్టణాలలో ఇళ్ల నుంచి సేకరిస్తున్న చెత్తలో అగ్రభాగం పాలిథిన్ కవర్లే కావటం ఆందోళన కలిగిస్తోంది. వివాహాది శుభకార్యాల్లో విందు భోజనాల అనంతరం గ్లాసులు, ప్లేట్ల రూపంలో పాలిథిన్ వ్యర్థాలు పెద్దమొత్తంలో జమవుతున్నాయి. గ్రామాల్లోని డంపింగ్ షెడ్లు మొత్తం పాలిథిన్‌తోనే నిండిపోతోంది.

సమస్యలు అనేకం..

వేడిగా ఉండే ఆహార పదార్థాలను పార్శిళ్లు చేసి తీసుకెళ్లి తింటే క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్యులు హెచ్చరించినప్పటికీ ఎవరూ పట్టించుకోవటం లేదు. మురుగు కాలువలలో పాలిథిన్ వ్యర్థాలు పేరుకుపోయి వ్యాధులు ప్రభలుతున్నాయి. భారీ వర్షాలు, వరదల సమయంలో పాలిథిన్ వ్యర్థాలు నదులలో చేరి జల కాలుష్యానికి కారణమవుతున్నాయి. 50 మైక్రాన్ల కంటె తక్కువ మందం ఉన్న పాలిథిన్ కవర్లు విక్రయించకూడదు. 2016లో పాలిథిన్ కవర్ల వినియోగంపై నిషేధం విధించారు. పాలిథిన్ కవర్ల విక్రయాలపై తొలుత మొక్కుబడి చర్యలు తీసుకున్న ప్రస్తుతం పూర్తిగా చేతులెత్తేశారు.

కట్టడి చేసేనా..?

పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి హానికరంగా మారిన పాలిథిన్‌ను పూర్తిగా నిషేధించాలని పలువురు కోరుతున్నారు. పాలిథిన్ నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అందుకోసం కఠినచర్యలు చేపట్టాలని పర్యావరణవేత్తలు డిమాండ్ చేస్తున్నారు. కవర్ల అమ్మకాలు, వినియోగంపై అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరముంది. పాలిథిన్ విక్రయాలను పూర్తిగా అదుపు చేయాలని, వినియోగిస్తున్న వారిపై కూడా కేసులు నమోదు చేసి జరిమానా విధించాలి. పాలిథిన్ వినియోగంతో వచ్చే అనర్థాలను ప్రజలకు వివరించేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాల్సిన అవసరముంది.

పాలిథిన్ కవర్లను నిషేధించాలి



పాలిథిన్ వినియోగంతో జరుగుతున్న నష్టాలను ప్రజలకు వివరించాలి. పాలిథిన్ వినియోగంపై విధించిన నిషేధాన్ని పటిష్టంగా అమలు చేయకపోవడంతో పర్యావరణం రానురాను దెబ్బతింటుంది. పాలిథిన్ వినియోగం పెరిగిన తరువాతనే క్యాన్సర్ వంటి రోగాలు విజృంభిస్తున్నాయి.

– బత్తుల రామకొండారెడ్డి, నేస్తం ట్రస్ట్, చైర్మన్

నిషేధం అమలుకు చర్యలు



పాలిథిన్ వినియోగాన్ని నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటాం. నిషేధాన్ని అమలు చేసేందుకు శాఖాపరంగా చర్యలు తీసుకుంటాం. దుకాణాదారులు, వినియోగదారులు పాలిథిన్ కవర్ల విక్రయాలను స్వచ్ఛందంగా మానుకోవాలి. లేకుంటే జరిమానాలు విధించి కేసులు నమోదు చేస్తాం.

– వివేక్‌రామ్, ఎంపీడీఓ, బూర్గంపాడు

విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి



ములకలపల్లి : బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

ములకలపల్లి : విద్యార్థులు, యువత విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సూచించారు. ములకలపల్లి జెడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్న మండలస్థాయి క్రికెట్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం మూకమామిడిలో వాలీబాల్ పోటీల విజేతలకు ఎమ్మెల్యే బహుమతులను అందజేశారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు, సొసైటీ డైరెక్టర్ సత్యనారాయణ, సీతాయిగూడెం సర్పంచ్ కారం సుధీర్, సర్దార్, గాడి తిరుపతిరెడ్డి, రవి, బాల అప్పారావు, రవితేజ, వెంకటేష్, కృష్ణ, హరి, ఉమేశ్, సురభి రాజేశ్, ఆదిత్య, సాయి పాల్గొన్నారు.

జాబ్ మేళా నిర్వహిస్తా ..

దమ్మపేట: నిరుద్యోగ యువతకు జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తానని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండలంలోని గుర్వాయిగూడెం గ్రామంలో కీసరి రాంబాబు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలలో గెలుపొందిన టీం సభ్యులకు బహుమతులు అందజేశారు. జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, చిన్నశెట్టి యుగంధర్, సర్పీ, కెవి సత్యనారాయణ, రొయ్యల కుమార్, గోపిశాస్త్రి, కొర్సా సాగర్, ఈశ్వరప్రగడ భూషన్, వెంకటరమణ పాల్గొన్నారు.

బూర్గంపాడు: మండల కేంద్రం బూర్గంపాడులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 16వ యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎస్సై రాజ్‌కుమార్ ప్రారంభించారు. సర్పంచ్ సిరిపురపు స్వప్న, విజేత జట్టు నగదు దాత బొల్లు రవికుమార్, బట్టా విజయ్‌గాంధీ, జక్కం సర్వేశ్వరరావు, ఆశిక్, సాధిక్, సొహైల్‌పాషా, సర్వేశ్వరరావు, సతీష్, నాని, ప్రసాద్, అబ్దుల్ సలీం, కన్నెబోయిన సారథి, కిషోర్, అబ్దుల్ నయీమ్, బబ్బురాయుడు, ప్రసాద్, అనిల్, నాగరాజు, కార్తీక్ పాల్గొన్నారు.



బూర్గంపాడు: టోర్నీని ప్రారంభిస్తున్న ఎస్సై రాజ్‌కుమార్

అశ్వాపురం: మండల కేంద్రంలోని తురుములగూడెం గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయం ప్రాంగణంలో గుగులోత్ జయరాం జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న మండల స్థాయి వాలీబాల్ పోటీలకు శుక్రవారం ఎస్సై సురేష్‌కుమార్ ప్రారంభించారు. సర్పంచ్ ఇస్లావత్ కమల, నాగ, వీరన్న, అనిల్‌కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

చండ్రుగొండ : మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో మూడురోజులపాటు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటు శుక్రవారం ముగిసింది. ఈ టోర్నీలో మహ్మద్‌నగర్ గ్రామానికి చెందిన డేర్‌డెవిల్స్ జట్టుకు ప్రథమ బహుమతి, తిప్పనపల్లికి చెందిన వంశీ జట్టు ద్వితీయ బహుమతి సాధించాయి. రామిశెట్టి భద్రరావు, సుబ్బారావు, పాషా, ప్రసాద్, సలీం, అజ్గర్, గాలీబ్, రంజాన్, హుసేన్ పాల్గొన్నారు.

ములకలపల్లి : తిమ్మంపేట పంచాయతీ రాజీవ్‌నగర్ గ్రామంలో నిర్వహిస్తున్న కోండ్రు అంజయ్య, సోయం మహేశ్ మెమోరియల్ మండలస్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. సర్పంచ్ గౌరి లక్ష్మి, ఎంపీటీసీ నూపా సరోజిని, సొసైటీ డైరెక్టర్ కర్నాటి కాంతారావు, నాయకులు ప్రభాకర్ రావు, శ్రీను, కృపాకర్, సుధారాణి పాల్గొన్నారు.



అశ్వాపురం: వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై సురేష్‌కుమార్



చండ్రుగొండ: తిప్పనపల్లిలో..

పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదాం



మాట్లాడుతున్న నాగేశ్వరరావు

అశ్వారావుపేటరూరల్: త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదామని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు డీకేఎం మహిపాల్ నివాసంలో ఆ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి వస్తారని, పార్టీ నాయకులు, కార్యకర్తలంతా ధైర్యంగా ఉండాలన్నారు. అధికార పార్టీ నేతలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బందితే సహించేది లేదని, అండగా ఉంటానన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, వైస్ ఎంపీపీ చిట్టూరి ఫణీంద్ర, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి యూఎస్ ప్రకాశ్‌రావు, కోటగిరి సీతారామస్వామి, జేకేపీ రమణారావు, బిర్రం వెంకటేశ్వరరావు, సీహెచ్ వెంకటనరసింహం, శీమకుర్తి వెంకటేశ్వరరావు, సంకా ప్రసాద్, రవి పాల్గొన్నారు.

కమిటీల ఎన్నిక

అశ్వాపురం: మాదిగ జర్నలిస్ట్ ఫోరం(ఎంజేఎఫ్) మణుగూరు డివిజన్ అధ్యక్షుడిగా అశ్వాపురానికి చెందిన కొడారి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో సంఘం రాష్ట్ర, జిల్లా బాధ్యుల సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా పాడుతూరి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా కనుకు రమేష్, గద్దల ఏడుకొండలు, సహాయ కార్యదర్శులుగా ములకలపల్లి గోపీనాథ్, బచ్చలకూరి వెంకట్, గార్లపాటి సుధాకర్, ఇల్లందుల సురేష్, కోశాధికారిగా మచ్చా సురేష్, ప్రచార కార్యదర్శిగా గొల్లపల్లి నరేష్, కార్యవర్గ సభ్యులుగా తోకల మోహన్‌రావు, మచ్చా పృథ్వీ, దానూరి శ్రీనివాస్, అవులూరి వంశీ, సారయ్య, ముత్యాలరావు, శంకర్, సాయికుమార్, నరసింహారావు ఎన్నికయ్యారు.

ఫెలోషిప్ మండల అధ్యక్షుడిగా ఎలియజర్

ములకలపల్లి: ములకలపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ మండలాధ్యక్షుడిగా టి.ఎలియజర్‌ను ఎన్నికయ్యారు. మండలపరిధిలోని చౌటిగూడెంలో నిర్వహించిన సంఘ సమావేశంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా ఏసుదాసు, గౌరవ సలహాదారులుగా మోషే సజీవం, సహాధ్యక్షుడిగా కృపావరం, కారదర్శిగా ప్రసాద్, సహాయ కార్యదర్శిగాఏలియా, ట్రెజరర్‌గా నతానియేల్, కమిటీ సభ్యులుగా జోసఫ్, కిరణ్‌కుమార్, ఇస్సాక్, రాజేష్ ఎన్నికయ్యారు.

ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ కమిటీ

మణుగూరు రూరల్ : పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఎంఎస్‌పీ, ఎంఆర్‌పీఎస్ మండల కమిటీ సమావేశంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాడుతూరు జగదీష్, అధికార ప్రతినిధిగా మాట్ల రాము, ఉపాధ్యక్షుడిగా వేల్పుల రాజు, సహాయ కార్యదర్శిగా కొడుతూరి సాయి నవీన్, ప్రచార కార్యదర్శులుగా సందీప్, గద్దల విష్ణు, కోశాధికారిగా దర్శనాల హరీష్, సభ్యులుగా ఉప్పల నవీన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంఎస్‌పీ జిల్లా కో కన్వీనర్ వంగూరి ఆనందరావు, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు దేపంటి వెంకటరమణయ్య, ఎంఎస్‌పి జిల్లా మహిళా అధ్యక్షురాలు లత, జిల్లా మహిళా అధ్యక్షురాలు రజిత, జిల్లా నాయకులు ఇసంపల్లి కృష్ణ, బోయల వెంకటేశ్వర్లు, కొమ్ము హుస్సేన్, బోయ జగన్నాథం, వెంకటేశ్వర్లు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం

అన్నపురెడ్డిపల్లి: రైతుల సంక్షేమమే లక్ష్యంగా సహకార సంఘం పని చేస్తుందని, గుంపెన సహకార సంఘంలో రుణాలు పొందిన రైతులు సకాలంలో వడ్డీ చెల్లించాలని సహకారం సంఘం చైర్మన్ బోయినపల్లి సుధాకర్ కోరారు. శుక్రవారం సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఈఓ సున్నం వెంకటేశ్వర్లు, డైరెక్టర్ గాలం కాటంరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్రాంతి సంబురాలు



ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

చండ్రుగొండ : మండలకేంద్రం చండ్రుగొండలోని సేయింట్‌జోసఫ్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, వకృత్వపోటీలు ఏర్పాటు చేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు పంపిణి చేశారు. ప్రిన్సిపాల్ ఆశ, సిస్టర్లు లూర్దు, బినీత, దివ్య, లక్ష్మి, ఉపాధ్యాయులు షాహిద్ అఫ్రిద్, భాస్కర్, రాణి, సుజాత పాల్గొన్నారు.

వైభవంగా కూడారై ఉత్సవం

దుమ్ముగూడెం : ధనుర్మాస వ్రత మహోత్సవాల్లో భాగంగా మండలంలోని పర్ణశాల దేవాలయం, లక్ష్మీనగరం శ్రీ దాసాంజనేయ ఆలయంలో కూడారై ఉత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 108 గిన్నెలలో స్వామి వారికి ఆండాలమ్మవారికి పరవాన్నం నివేదన చేశారు. పర్ణశాల ఆలయ అర్చకులు శేషం కిరణ్‌కుమారాచార్యులు, నరసింహాచార్యులు, లక్ష్మీనగరం అర్చకులు ఆరుట్ల రాజగోపాల్‌చార్యులు పాల్గొన్నారు.



శ్రీదాసాంజనేయ ఆలయంలో కూడారై పూజలో పాల్గొన్న మహిళలు


వెండి నాగాభరణం అందజేత



నాగాభరణం అందజేస్తున్న దాతలు

బూర్గంపాడు: మండల పరిధిలోని మోతెగడ్డ శ్రీ వీరభద్రస్వామికి ఇరవెండి గ్రామానికి చెందిన తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్, నీలిమ దంపతులు వెండి నాగాభరణం అందజేశారు. శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ఈవో సుదర్శనంకు నాగాభరణం అందజేశారు. తాళ్లూరి ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య, గొట్టిపాటి అనితారాణి, వల్లూరిపల్లి వంశీకృష్ణ, సాయి పంచాక్షర్, శ్రీభావన తదితరులున్నారు.

పరామర్శ



నివాళులర్పిస్తున్న మంత్రి తుమ్మల

దమ్మపేట: మండలంలోని మొద్దులగూడెం గ్రామానికి చెందిన బచ్చు సత్యనారాయణ కుమార్తె దివ్య ఇటీవల మృతి చెందగా వ్యవసాయ, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆమె చిత్రపటానికి పూలతో నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో దొడ్డా ప్రసాద్, సత్యం, భాస్కర్, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వసూళ్లకు పాల్పడేవారికి బుద్ధి చెప్పాలి

బూర్గంపాడు: ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇప్పిస్తామని చెప్పి అక్రమ వసూళ్లకు పాల్పడేవారికి ప్రజలే తగిన విధంగా బుద్ధి చెప్పాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం సారపాకలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సారపాకలోని చంద్ర పుల్లారెడ్డినగర్, సుందరయ్యనగర్ ప్రాంతాల్లో పేదలకు ఇళ్ల స్థలాల కోసం ఏళ్ల తరబడి పోరాడి ఇళ్ల స్థలాలు సాధించుకున్నామన్నారు. గత రెండేళ్లుగా మెరక ప్రాంతాల్లో ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇప్పించాలని ఎన్డీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలను కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు వీరమల్ల ఉమ, నాయకులు ముత్యాల సత్యనారాయణ, వైఎస్‌రెడ్డి, బర్ల రామకృష్ణ, రవి, నరసింహారావు, రాయుడు, అలివేలు, శైలజ పాల్గొన్నారు.

నిషేధిత మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు



గాలిపటాల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఎఫ్ఆర్ఓ ద్వాలియా, సిబ్బంది

మణుగూరు రూరల్ : నిషేధిత చైనా మాంజాదారాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మణుగూరు ఎఫ్ఆర్ఓ ద్వాలియా గాలిపటాల దుకాణదారులను హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని గాలిపటాల విక్రయ దుకాణాలను ఆయన సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాంజాదారాల వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రభుత్వం నిషేధించిందన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి చైనా మాంజాదారాల విక్రయాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓలు సలూజ, మిలాదున్, ఎఫ్‌బీఓలు, స్ట్రైకింగ్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

18న అప్రెంటిస్ షిప్ మేళా



మాట్లాడుతున్న జీఎం రామచందర్

మణుగూరు రూరల్: ఈ నెల 18న బోర్డ్ ఆఫ్ అప్రెంటిషిప్, ట్రైనింగ్, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, జీఓఏ అండ్ డీటీఈ వారి ఆధ్వర్యంలో నిర్వహించే అప్రెంటిస్ షిప్ మేళాను మణుగూరు ఏరియాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జీఎం దుర్గం రామచందర్ అన్నారు. శుక్రవారం జీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 2019 నుండి 2023 సంవత్సరంలో ఉత్తీర్ణులై అభ్యర్థులు మాత్రమే ఈ మేళాకు అర్హులన్నారు. మేళా కోసం అభ్యర్థులు ముందుగా వెబ్ సైట్లతో ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలని, నాలుగు ఎస్ఎటీఎస్ పత్రాలు, విద్యార్హత, కుల, ఆధార్ పత్రాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, బయోడేటాలను వెంట తీసుకురావాలన్నారు. అలాగే సింగరేణిలో అప్రెంటిస్ షిప్ కోసం అభ్యర్థులు Sccl mines.com/ apprenticeship వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తులను ఈ నెల 24వ తేదీ సాయంత్రం 5గంటల లోపు నమోదు చేసుకుని సంబంధిత హార్డ్ కాపీలను, సంతకం చేసిన ప్రింట్ కాపీలను ఎంవిటిసి కేంద్రంలో సమర్పించాలని అందించాలని సూచించారు. హైద్రాబాద్ అప్రెంటిస్‌షిప్ మేళాలో కూడా దరఖాస్తులను అందజేయవచ్చని తెలిపారు. అర్హత, ఆసక్తి గల యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

లేబర్ కమిషనర్‌ను కలిసిన శంకర్‌రెడ్డి

బూర్గంపాడు: తెలంగాణ రాష్ట్ర లేబర్ కమిషనర్ కృష్ణ ఆదిత్యను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వేజ్ బోర్డు చైర్మన్ ఎల్.నారాయణ, వేజ్ బోర్డు సభ్యులు సానికొమ్ము శంకర్‌రెడ్డిలు శుక్రవారం హైదరాబాద్‌లో కలిశారు. లేబర్ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న కృష్ణ ఆదిత్యకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్మికుల వేతనాల పెంపు, వేజ్ బోర్డు సమస్యలపై వారు చర్చించినట్లు వివరించారు.

వివేకానందుడు యువతరానికి ఆదర్శం

స్వామి వివేకానంద యువతరానికి ఆదర్శమని పలువురు అన్నారు. వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. – సాక్షి నెట్‌వర్క్



అశ్వారావుపేటరూరల్: వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



భద్రాచలంటౌన్: నివాళులర్పిస్తున్న శ్రీరామకృష్ణ సేవ సమితి సభ్యులు



అన్నపురెడ్డిపల్లిలో..



మణుగూరు రూరల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



చర్ల రూరల్: కుమురం భీం విద్యానిలయంలో..